# నీలగిరి ఎక్స్‌ప్రెస్

తెలుగు దిన పత్రిక



## విలేకరులు కావలెను

తెలంగాణ & ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో (నీలగిరి ఎక్స్ ప్రెస్):
& చైతన్య గళం ఛానల్ లో పని చేయుటకు

- బ్యూరో ఇన్చార్జ్ లు
- జిల్లా స్టాఫ్ రిపోర్టర్ లు
- RC ఇన్చార్జ్ లు
- మండల రిపోర్టర్ లు
- క్రైమ్ రిపోర్టర్ లు

-జిల్లాల వారిగా ఆడ్ ఇన్చార్జ్ లు కావలెను. వివరాలకు మా WHATS APP నంబర్:- 9705770909 సంప్రదించండి.



సంచిక : 334 | సంపుటి : 2 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | సోమవారం | 20-1-2025 | వెల : .రూ. 5.00




## ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇండ్లు

- గృహనిర్మాణ శాఖను పునరుద్ధరించాం
- ఉద్యోగుల సంఘం డైరీ ఆవిష్కరణలో మంత్రి పొంగులేటి


-హైదరాబాద్

'కూడు, గూడు, గుడ్డ గరీబీ హటావో' నినాదంతో ఇందిరమ్మ పేదల గుండెల్లో కొలువయ్యారని రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇండ్లను నిర్మించి ఇవ్వడమే ఈ ప్రభుత్వ -మిగతా 2 లో

## హైదరాబాద్ లో భారీ ఐటీ పార్క్



### రూ. 450 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం



- హైదరాబాదు కు రానున్న అతిపెద్ద కంపెనీ..
- పెట్టుబడులకు ముందుకొచ్చిన క్యాపిటల్ ల్యాండ్ సంస్థ
- 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు
- క్యాపిటల్‌ల్యాండ్ ప్రతినిధులతో సీఎం రేవంత్ చర్చలు

హైదరాబాద్ జనవరి 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

హైదరాబాద్‌లో భారీ పెట్టుబడి పెట్టేందుకు సింగపూర్‌కు చెందిన ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీ ముందుకొచ్చింది. రాష్ట్రంలో రూ.450 కోట్లతో అత్యాధునిక ఐటీ పార్కు ఏర్పాటు చేస్తున్నట్టు క్యాపిటల్ ల్యాండ్ కంపెనీ ప్రకటించింది. ఆ దేశంలో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి -మిగతా 2 లో



## ఈ రిపబ్లిక్ డే చాలా ప్రత్యేకమైనది

### మన్ కీ బాత్‌లో ప్రధాని మోడీ

-న్యూఢిల్లీ

ఈసారి రిపబ్లిక్ డే చాలా ప్రత్యేకమైనదని ప్రధాని మోడీ అన్నారు. ఆదివారం మన్‌కీ బాత్ 118వ ఎపిసోడ్‌లో ఆయన మాట్లాడారు. దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 ఏండ్లు పూర్తి అవుతున్న సందర్భంగా ఈ రిపబ్లిక్ డే -మిగతా 2 లో

## షరతులు లేకుండా రైతు భరోసా

- గ్రామసభల్లోనే లబ్దిదారుల ఎంపిక
- ఎలాంటి అపోహలకు తావులేదు
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ఎర్రుపాలెం జనవరి 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

వ్యవసాయ యోగ్యమైన రైతుల భూములకు ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా పథకం కింద ప్రతి ఎకరానికి 12 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అందించబోతుందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో రూ.1.56 కోట్లతో నూతనంగా నిర్మించిన ప్రాథమిక -మిగతా 2 లో





## కుంభమేళాలో అగ్ని ప్రమాదం

### సెక్టార్ 19లో పేలిన రెండు సిలిండర్లు

ప్రయాగ్‌రాజ్

ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహిస్తున్న కుంభమేళాలో ఆదివారం అగ్ని ప్రమాదం జరిగింది. కుంభమేళాలోని సెక్టార్ 19లో రెండు సిలిండర్లు -మిగతా 2 లో


## ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల బరిలో 719 మంది అభ్యర్థులు




- కేజ్రీవాల్ స్థానంలో అత్యధికంగా పోటీ

న్యూఢిల్లీ

దేశ రాజధాని ఢిల్లీలోని 70 అసెంబ్లీ స్థానాలకు 719 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ఆప్ జాతీయ కన్వీనర్, మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ పోటీ చేస్తున్న న్యూఢిల్లీ నియోజకవర్గం నుంచి అత్యధిక సంఖ్యలో పోటీ చేస్తున్నారు. మొత్తం 1,040 నామినేషన్లు దాఖలయ్యాయి. ఉప సంహరణ -మిగతా 2 లో



## ట్రంప్ ప్రమాణస్వీకార వేళ హోరెత్తిన నిరసనలు

- వాషింగ్టన్‌లో భారీ ప్రదర్శన
- ఇతర నగరాలలో కూడా ఆందోళనలు
- 'ట్రాన్స్ లైవ్స్ మ్యాటర్', 'స్టాండప్-ఫైట్ బ్యాక్', ట్రస్ట్ బ్లాక్ ఉమెన్', ఉరు కాంట్ బి సైలెంట్' అంటూ నినాదాలు

వాషింగ్టన్:జనవరి 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

అమెరికా 47వ అధ్యక్షుడుగా డోనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపడుతున్న తరుణంలో వాషింగ్టన్ నగరం నిరసనలతో హోరెత్తింది. ట్రంప్ విధానాలను నిరసిస్తూ వేలాది మంది -మిగతా 2 లో



## రుణమాఫీ కాలే.. రైతుభరోసా రాలే

-రైతుల ఆత్మహత్యలు ముమ్మాటికి ప్రభుత్వ హత్యలె
-కాంగ్రెస్ ఏడాది పాలనలో 402 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు

హైదరాబాద్‌జనవరి 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)

కాంగ్రెస్ ఏడాది పాలనలో రాష్ట్రంలో 402 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఒక ప్రకటనలో విమర్శించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు రైతులకు -మిగతా 2 లో

# హైదరాబాద్ లో భారీ ఐటీ పార్క్

(మొదటి తరువాయి)

ఎనుముల రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ ప్రతినిధి బృందంతో జరిగిన ఉన్నతస్థాయి సమావేశంలో కంపెనీ నిర్ణయం తీసుకుంది. 10 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో భారీ ఐటీ పార్క్‌ను అభివృద్ధి చేయనుంది. క్యాపిటల్ ల్యాండ్ చేపట్టే కొత్త ఐటీ పార్కు హైదరాబాద్ అభివృద్ధిలో మరో మైలు రాయిగా నిలుస్తుందని సీఎం ఈ సందర్భంగా అభిప్రాయ పడ్డారు. బ్లూ చిప్ కంపెనీలు కోరుకునే ప్రీమియం సదుపాయాలు, గ్లోబల్ కెపబిలిటీ సెంటర్లకు పెరుగుతున్న డిమాండ్‌ను అందుకునేలా అన్ని సౌకర్యాలు ఐటీ పార్కులో అందుబాటులో ఉంటాయి. కంపెనీ ఇండియా ట్రస్ట్ మేనేజ్‌మెంట్ సీఈవో గౌరీశంకర్ నాగభూషణం మాట్లాడుతూ రేవంత్ సారథ్యంలో హైదరాబాద్ అన్ని రంగాల్లో సుస్థిర వృద్ధి చెందుతోందనీ, తమ సంస్థ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించటం ఆనందంగా ఉందని అన్నారు. క్యాపిటల్ ల్యాండ్ సంస్థ ఇప్పటికే హైదరాబాద్‌లో అంతర్జాతీయ టెక్ పార్క్ (ఐటీపీహెచ్), అవాన్స్ హైదరాబాద్, సైబర్‌పెర్ల్ పార్కులను చేపట్టింది. గతంలో ఈ సంస్థ ప్రకటించిన 25 మెగావాట్ల ఐటీ లోడ్ డేటా సెంటర్ ఈ ఏడాది మధ్యలో అందుబాటులోకి రానుంది. ఐటీపీహెచ్ రెండో దశ ఈ ఏడాదిలో ప్రారంభమై 2028 నాటికి పూర్తి కానుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఇన్వెస్ట్ మెంట్ ప్రమోషన్ స్పెషల్ సెక్రెటరీ విష్ణువర్ధన్‌రెడ్డి, సీఎంవో ప్రత్యేక కార్యదర్శి అజిత్‌రెడ్డి, క్యాపిటల్ ల్యాండ్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోహర్ కియాతానీ తదితరులు పాల్గొన్నారు.

# షరతులు లేకుండా రైతు భరోసా


(మొదటి తరువాయి)

ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈనెల 26 నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డుల మంజూరి చేయనున్నట్టు తెలిపారు. రాష్ట్రంలో భూమిలేని నిరుపేద వ్యవసాయ కూలీల కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా ఏడాదికి రూ. 12 వేలు అందిస్తామని చెప్పారు. రాష్ట్రంలో అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు మంజూరు చేస్తామని, లబ్దిదారులను గ్రామ సభల్లో నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఎంపిక చేస్తారని, ఎలాంటి అపోహలు, అనుమానాలు చెందాల్సిన అవసరం లేదని స్పష్టంచేశారు. ప్రజా పాలనలో ప్రజలందరి సమక్షంలోనే నిర్ణయాలు తీసుకుంటారని, గ్రామ సభలు నిర్వహించి సంక్షేమ పథకాల లబ్దిదారులను ఎంపిక చేసి జాబితాను తయారు చేస్తారన్నారు. లిస్ట్‌లో పేర్లు రానివారికి అక్కడే సమస్య పరిష్కరిస్తారని క్లారిటీ ఇచ్చారు. ఎర్రుపాలెం మండల కేంద్రంలో 50 పడకల ప్రభుత్వ ఆస్పత్రి ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు. మండలంలో ఉన్న చెరువులు అడవులను రక్షించుకుంటూ ఎకో టూరిజాన్ని అభివృద్ధి పరిచేందుకు చర్యలు చేపట్టామన్నారు. మండలంలో టూరిజం అభివృద్ధితో స్థానిక ప్రజల ఆదాయ వనరులు, జీవన ప్రమాణాలు పెంచడానికి ప్రజా ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ట్రంప్ ప్రమాణస్వీకార వేళ హోరెత్తిన నిరసనలు

(మొదటి తరువాయి)

ప్రజలు భారీ ప్రదర్శన నిర్వహించారు. 'ట్రాన్స్ లైవ్స్ మ్యాటర్', 'స్టాండప్%ౌ%ఫైట్ బ్యాక్', ట్రస్ట్ బ్లాక్ ఉమెన్', 'ఉరు కాంట్ బి సైలెంట్' అంటూ వారంతా నినాదాలు చేశారు. 'సఖి ఫర్ సౌత్ ఆసియా సర్వైవర్స్' సహా పలు స్వచ్ఛంద సంస్థలు పీపుల్స్ మార్చ్ పేరిట నిరసన చేపట్టాయి. పీపుల్స్ మార్చ్‌ని గతంలో ఉమెన్స్ మార్చ్ అని పిలిచే వారు. 2017 నుంచి ప్రతి సంవత్సరం ఇది జరుగుతోంది. ట్రంప్ వ్యతిరేక పోస్టర్లు, బ్యానర్లను ప్రదర్శించిన నిరసనకారులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. టెస్లా యజమాని ఎలన్ మస్క్ సహా ట్రంప్ సన్నిహిత మద్దతుదారులను కూడా వారు వదిలిపెట్టలేదు. 2017 జనవరిలో ట్రంప్ తొలిసారి అమెరికా అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసినప్పుడు సైతం వీరు ఇదే రకంగా నిరసన ప్రదర్శన నిర్వహించారు.



నగరంలోని మూడు వేర్వేరు పార్కుల నుంచి ప్రారంభమైన నిరసన ప్రదర్శనలు లింకన్ మెమోరియల్ సమీపాన కలిసిపోయాయి. 'ఫాసిజానికి తలవంచబోమని సమాజానికి చాటిచెప్పేందుకే భారీ ప్రదర్శన చేపట్టాం' అని పీపుల్స్ మార్చ్ తెలిపింది. ప్రమాణస్వీకారానికి ముందు అనేక కార్యక్రమాలకు హాజరయ్యేందుకు ట్రంప్ ఇప్పటికే వాషింగ్టన్ చేరుకున్నారు. అదే సమయంలో నిరసన ప్రదర్శనలు జరగడం గమనార్హం. అబార్షన్ యక్షన్ నౌ, టైమ్ టు యాక్ట్, సిస్టర్‌సాంగ్, ఉమెన్స్ మార్చ్, పాప్యులర్ డెమొక్రసీ ఇన్ యాక్షన్, హ్యారియట్స్ వైల్డెస్ట్ డ్రీమ్స్, ది ఫెమినిస్ట్ ఫ్రంట్ నౌ, ప్లాన్డ్ పేరెంట్‌హుడ్, ది నేషనల్ ఉమెన్స్ లా సెంటర్ యాక్షన్ ఫండ్, సియర్రా క్లబ్, ఫ్రంట్‌లైన్ వంటి స్వచ్ఛంద సంస్థలు ఈ ప్రదర్శనలో భాగస్వాములయ్యాయి. న్యూయార్క్, సియాటెల్, చికాగో వంటి ఇతర నగరాలలో కూడా నిరసన ప్రదర్శనలు జరిగాయి. తాము మహిళలు, సమానత్వం, ఇమ్మిగ్రేషన్‌కు మద్దతుగా వచ్చామని బ్రిట్టానీ మార్టినెస్ అనే యువతి చెప్పారు. ట్రంప్ విధానాలు, విలువలపై నిరసనకారులు మండిపడ్డారు.

# రుణమాఫీ కాలే.. రైతుభరోసా రాలే

(మొదటి తరువాయి)

శాపంగా మారాయని పేర్కొన్నారు. రైతులకు భరోసా కల్పించడంలో కాంగ్రెస్ సర్కారు పూర్తిగా విఫలమైందనీ, వరుసగా జరుగుతున్న ఆత్మహత్యలే అందుకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. 24 గంటలు గడవకముందే రుణభారంతో ఆదిలాబాద్‌లో మరో రైతు రాథోడ్ గోకుల్ ఆత్మహత్య చేసుకోవడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోందని అన్నారు. "కేసీఆర్ వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చితే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంక్షోభంలోకి నెట్టారు. రుణమాఫీ జరగకపోవడంతో రైతులు కలెక్టరేట్లు, వ్యవసాయ కార్యాలయాలు, బ్యాంకుల చుట్టూ తిరుగుతూ విసిగి పోతున్నారు. ఉన్న భూములు కుదవ పెట్టి అప్పుల పాలవుతున్నారు. వడ్డీలు, అసలు చెల్లించలేక చివరికి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు" అని హరీశ్‌రావు ఆందోళన వ్యక్తం చేశారు. మరణించిన కుటుంబాలకు రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు. రైతుల ఆత్మహత్యలు ముమ్మాటికి ప్రభుత్వ హత్యలేననీ, వాటికి సీఎం రేవంతే బాధ్యత వహించాలని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినట్టుగా అందరికీ రుణమాఫీ, రైతు



భరోసా, అన్ని పంటలకు రూ. 500 బోనస్ అమలు చేసే దాకా నిలదీస్తూనే ఉంటామని పేర్కొన్నారు. రుణమాఫీ కాలేదనీ, రైతు భరోసా రాలేదని ఆత్మహత్యలు చేసుకోవద్దని ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. రేషన్ కార్డుల జారీలో కోతలు పెట్టబోమని ప్రభుత్వం ప్రకటించడాన్ని ఆయన స్వాగతించారు. అయితే అది ప్రకటనలకే పరిమితం కాకుండా ఆచరణలో అమలు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సర్కార్ రేషన్ కార్డుల విషయంలో తప్పిదాలకు పాల్పడితే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.

# ఇందిరమ్మ పాలనలో పేదలందరికీ ఇండ్లు

(మొదటి తరువాయి)

లక్ష్యమన్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని మంత్రుల సముదాయంలో తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ ఉద్యోగుల డైరీ (2025) క్యాలండర్‌ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు వచ్చే నాలుగు సంవత్సరాలలో దశల వారీగా రాష్ట్రంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని ప్రకటించారు. ప్రజల ఆకాంక్షలకనుగుణంగా ప్రభుత్వం పని చేస్తుందని, ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా ఉద్యోగులు పని చేయాలని సూచించారు. పేదలకు ఇండ్లు నిర్మించే గృహనిర్మాణ శాఖను గత ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని అన్నారు. ఆ విభాగాన్ని మూసివేసి ఉన్న ఉద్యోగులను ఇతర శాఖలలో విలీనం చేసిందని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్క అడుగు వేస్తూ%ౌ%ఈ శాఖను పునరుద్ధరించి లబ్దిదారుల ఎంపిక నుంచి ఇండ్ల నిర్మాణం, పర్యవేక్షణ వరకు అవసరమైన యంత్రాంగాన్ని సమకూర్చుకున్నదని తెలిపారు. 326 మంది ఉద్యోగులను తిరిగి నియమించడం ద్వారా గృహ నిర్మాణ కార్పొరేషన్‌ను బలోపేతం చేశామన్నారు. కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గవ్వ రవీందర్‌రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొగ్గుల వెంకటరామిరెడ్డి, సీనియర్ నేత కంది రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, కుమార్, రమేష్, రఘు, లింగయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ రిపబ్లిక్ డే చాలా ప్రత్యేకమైనది

(మొదటి తరువాయి)

చాలా ప్రత్యేక మైనదని పేర్కొన్నారు. రాజ్యాంగాన్ని మనకు అందించిన రాజ్యాంగ పరిషత్‌లోని గొప్ప వ్యక్తులందరికీ తలవంచి నమస్కరిస్తున్నానని అన్నారు. ఎన్నికల సంఘం ఎన్నికల ప్రక్రియను ఎప్పటికప్పుడు ఆధునీకరించి, పటిష్టం చేస్తోందని పేర్కొన్నారు. సాంకేతికతను ఉపయోగించి నిష్పక్షపాతంగా పోలింగ్ ప్రక్రియ నిర్వహిస్తుందని అన్నారు. యువత స్టార్టప్ సంస్థల వైపు ఆకర్షితులవుతున్నారని, దీనివల్ల స్టార్టప్ ఇండియా రూపుదిద్దుకుంటోందని తెలిపారు. సమాజంలోని పరిస్థితులు మారుతున్నాయని, దేశం డిజిటల్ యుగంలోకి ప్రవేశిస్తోందని అన్నారు. దేశాభివృద్ధిలో మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభ మేళా భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమం అన్ని ప్రాంతాల, వర్గాల ప్రజలను ఒక్కతాటిపైకి తీసుకొచ్చిందన్నారు.

# కుంభమేళాలో అగ్ని ప్రమాదం

(మొదటి తరువాయి)

పేలడంతో ప్రమాదం జరిగిందని పోలీసులు తెలిపారు. తాత్కాలిక టెంట్లకు మంటలు అంటుకున్నాయని, మరింత వ్యాపించే అవకాశం ఉందని అన్నారు. ప్రాణనష్టానికి సంబంధించిన వివరాలు తెలియాల్సి వుందని అన్నారు. అగ్నిమాపక యంత్రాలు ఘటనా స్థలికి చేరుకున్నాయని, మంటలను అదుపు తెచ్చేందుకు యత్నిస్తున్నాయని అన్నారు. ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించినట్టు తెలిపారు.

# ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల బరిలో 719 మంది అభ్యర్థులు




(మొదటి తరువాయి)

గడువు తరువాత 981 నామినేషన్లను ఎన్నికల అధికారులు పరిశీలించారు. పరిశీలన అనంతరం 477 నామినేషన్లను తిరస్కరించారు. దీంతో 719 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. కాగా, ఇద్దరు ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రుల కుమారులైన బీజేపీకి చెందిన పర్వేష్ వర్మ (సాహిబ్ సింగ్ వర్మ కుమారుడు), కాంగ్రెస్‌కు చెందిన సందీప్ దీక్షిత్ (షీలా దీక్షిత్ కుమారుడు) న్యూఢిల్లీ స్థానంలో అరవింద్ కేజ్రీవాల్‌తో తలపడుతున్నారు. అయితే ఈ స్థానం నుంచి అత్యధికంగా అభ్యర్థులు పోటీలో ఉన్నారు. గరిష్టంగా నామినేషన్లు దాఖలయ్యాయి. మొత్తం 29 మంది అభ్యర్థులు 40 నామినేషన్లు దాఖలు చేశారు. చివరకు 23 మంది పోటీలో నిలిచారు. మరోవైపు పటేల్ నగర్, కస్తూర్బా నగర్ స్థానాల్లో అత్యల్పంగా 5 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నారు. ఫిబ్రవరి 5న ఢిల్లీలో ఒకే దశలో పోలింగ్ జరుగనున్నది. ఫిబ్రవరి 8న కౌంటింగ్ నిర్వహించి ఫలితాలు ప్రకటిస్తారు.

## తెలుగు పంచాంగం 20 /1/2025, సోమవారం

సమయ సమాచారం
సూర్యోదయం: ఉదయం 6:50
సూర్యాస్తమయం: సాయంత్రం 6:03
తిథి
కృష్ణ పక్ష షష్ఠి
ప్రారంభం: జనవరి 19 రాత్రి 10:45
ముగింపు: జనవరి 20 రాత్రి 11:48
నక్షత్రం
రోహిణి
ప్రారంభం: జనవరి 19 అర్ధరాత్రి 1:35
ముగింపు: జనవరి 20 రాత్రి 3:30
శుభ సమయాలు
అమృతకాలం: ఉదయం 8:30 నుండి 10:05 వరకు
అభిజిత్ ముహూర్తం: మధ్యాహ్నం 12:00 నుండి 12:44 వరకు
అశుభ సమయాలు
రాహుకాలం: ఉదయం 8:11 నుండి 9:34 వరకు
యమగండం: సాయంత్రం 3:06 నుండి 4:28 వరకు
దుర్ముహూర్తం:
ఉదయం 11:35 నుండి 12:17 వరకు
సాయంత్రం 3:32 నుండి 4:14 వరకు
వర్జ్యం: మధ్యాహ్నం 1:50 నుండి 3:25 వరకు
పండితుల సూచన
సోమవారం కావడంతో శివలింగానికి అభిషేకం చేయడం ఎంతో శ్రేయస్కరం. బిల్వపత్రాలు సమర్పించడం, పంచాక్షరీ మంత్రం ("ఓం నమశ్శివాయ") జపం చేయడం శివుని కృపకు పాత్రులను చేస్తుంది.

## బిజెపిలో చేరిన హిమాయత్ నగర్ డివిజన్ యువకులు...

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరిన యువకులు...**





ఖైరతాబాద్, జనవరి 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఖైరతాబాద్ నియోజకవర్గం, హిమాయత్ నగర్ డివిజన్ ప్రాంతంలోని యువకులు సిద్ధాంతాలకు ఆకర్షితులై సుమారు 3వందల మంది యువకులు బీజేపీలో చేరడం జరిగింది. అభిషేక్ యాదవ్ మరియు వారి అనుచరులకు ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు చింతల రామచంద్రారెడ్డి తో కలసి కిషన్ రెడ్డి బిజెపి కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ చేస్తున్న అభివృద్ధిని చూసి పలువురు బిజెపిలో చేరుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజెపి అధ్యక్షులు డా.గౌతమ్ రావు, బిజెపి నాయకులు పందిళ్ళ ప్రసాద్, శ్రీధర్, స్థానిక డివిజన్ బిజెపి అధ్యక్షులు నర్సింగ్ ముదిరాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మలిపెద్ది శ్రీనివాస్ గుప్త

**సన్మానించిన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి**



షాద్ నగర్, జనవరి 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
ఆర్యవైశ్య సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన మలిపెద్ది శ్రీనివాస్ గుప్త ను, అలాగే ఆర్యవైశ్య సంఘం సభ్యులను ఎమ్మెల్సి నవీన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ కొందూటి నరేందర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్, జగన్ మోహన్ రెడ్డి, ఎమ్మె సత్యనారాయణ, బుచ్చిగూడ వెంకట్ రెడ్డి న్యాయవాది రాజశేఖర్, కౌన్సిలర్స్ మరియు బిఆర్ఎస్ నాయకులు బచ్చల నరసింహులు, యుగంధర్, సుధీర్, వీరేశం గుప్త, దినేష్ సాగర్, అనుమారి రాజు తదితరులు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు ఎంసాని శ్రీనివాసులు, పెద్ది రాం మోహన్, పి. శశిధర్, దండు రాము, అశోక్ మరియు ఇతర ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్



నందిగామ, జనవరి 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
నందిగామ మండల బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ గౌడ్ ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆవిష్కరించారు. ఈ నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సీనియర్ నాయకులు వంకాయల నారాయణ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎంఎస్ నటరాజన్, ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, యూత్ వింగ్ మోహన్ నాయక్, మురళీధర్ రెడ్డి, గోవర్ధన్ యాదవ్, లింగం, శ్రీహరి, పరుశరామ్ నాయక్, ప్రసాద్ గౌడ్ శ్రీశైలం, విజయ్ గౌడ్, అరవింద్ తదితరులు ఉన్నారు..

## నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డిని సన్మానించిన కేంద్రమంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం కిషన్ రెడ్డి

**-నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి షాద్నగర్ పట్టణ వివేకానంద విద్యాసంస్థల సెక్రటరీ**
**-గత నవంబర్ నెలలో జరిగిన లోకమంతన్ కార్యక్రమం**
**-లోకమంతన్ అంటే భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను పరిరక్షించి ముందు తరాలకు అందజేయడం**
**-కార్యక్రమంలో పాల్గొన్న నాలుగు లక్షల మంది విద్యార్థులు**
**-కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన పలు స్కూల్ ,కాలేజీ మేనేజ్మెంట్ లు**




షాద్ నగర్, జనవరి 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు అనే సామెత అచ్చంగా మన షాద్నగర్ పట్టణ భారతీయ జనతా పార్టీ సీనియర్ రాష్ట్ర కార్యవర్గ నాయకుడు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డికి సరిపోతుంది. విషయం ఏమిటంటే గత నవంబర్లో లోక్ మంతన్ కార్యక్రమం హైదరాబాద్ శిల్పారామములో నిర్వహించారు . లోకమంతన్ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ఏమిటంటే సనాతన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కళలను పరిరక్షించి ముందు తరాలకు అందజేయడమే. అలాంటి కార్యక్రమాన్ని దిగ్విజయంగా నడిపించి అందరి మన్ననలు పొంది ఈరోజు అందరి చేత సత్కరించే దిశగా ముందడుగు వేశాడు. ఈ కార్యక్రమంలో తెలంగాణలోని అన్ని స్కూల్ ఇంజనీరింగ్ కాలేజ్ యాజమాన్యాలు, సుమారు నాలుగు లక్షల మంది విద్యార్థులు ఆ కార్యక్రమములో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రపతి ద్రౌపతీ మురుము గారు ,ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ హాజరు కాగా వారితోపాటు భాజపా పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు మరియు డిప్యూటీ ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు పాల్గొన్నారు .ఈ రోజు లోకమంతన్ success meet కార్యక్రమము నిర్వహించారు .ఈ కార్యక్రమము విజయోత్స్వాములో భాగస్వామ్యం ఐన ఆయా కాలేజీ,స్కూల్ యాజమాన్యాలను కిషన్ రెడ్డి గారు ఘనముగా సన్మానించారు .లోకమంతన్ కార్యక్రమాన్ని విజయోత్స్వాములో యాజమాన్యాలను భాగస్వామ్యము చేయడములో కీలకంగా వ్యవహరించిన భాజపా రాష్ట్ర కార్యవర్గ నాయకుడు వివేకానంద విద్యాసంస్థల కార్యదర్శి నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డిని కేంద్రమంత్రి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం కిషన్ రెడ్డి హైదరాబాద్ నగరంలోని స్థాన్లీ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా సత్కరించారు.

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**
**-నందిగామ ప్రీమియర్ లీగ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే**



నందిగామ, జనవరి 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
: నందిగామ గ్రామ పరిధిలోని విక్టరీ క్రీడా మైదానంలో నందిగామ ప్రీమియర్ లీగ్ - 2025 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండే క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని కోరారు.గ్రామీణ స్థాయి నుంచి క్రీడాకారులను ప్రోత్సహించాలని కోరారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు సైతం సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు.నేటి యాంత్రిక జీవితంలో వ్యాయవం, ధ్యానం తో ఏకాగ్రత పెరిగి మనం చేసి పనిలో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు అని పేర్కొన్నారు. షాద్ నగర్ నియోజకవర్గంలో క్రీడారంగం అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ శ్యామ్ సుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్,నందిగామ సిఐ ప్రసాద్, మండల పార్టీ అధ్యక్షుడు నర్సింహులు, మాజీ ఎంపీటీసీలు కొమ్ము కృష్ణ, కుమారస్వామి గౌడ్, చంద్రపాల్ రెడ్డి,కృష్ణ,రాంరెడ్డి, హరినాద్ రెడ్డి, కృష్ణ గౌడ్, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## టిపిఎల్-3 క్రికెట్ టోర్నమెంట్ లో విజేతగా సందీప్ టీం



తలకొండపల్లి, జనవరి 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)
తలకొండపల్లిలో టిపిఎల్-3 క్రికెట్ టోర్నమెంట్ ఘనవిజయంగా ముగిసింది. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ టోర్నమెంట్‌లో 8 జట్లు పాల్గొని లీగ్ దశ నుండి హెూరాహెూరీగా పోటీపడ్డాయి. ఫైనల్లో సందీప్ టీం, శ్రీను టీంల మధ్య జరిగిన పోరులో సందీప్ టీం విజేతగా నిలిచింది, శ్రీను టీం రన్నర్స్‌గా నిలిచింది. ఈ ఉత్కంఠభరితమైన ఫైనల్ మ్యాచ్ క్రికెట్ అభిమానులను ఆనందపరిచింది. విజేత సందీప్ టీంను తలకొండపల్లి యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ శాలువాతో సన్మానించి అభినందించారు. ఎస్సై శ్రీకాంత్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమంలో క్రికెటర్లు మరియు అభిమానులు పాల్గొన్నారు. అన్ని ఆటల్లో గెలుపోటములు సహజమే అని, ఎలాంటి ద్వేషాలు లేకుండా స్నేహపూర్వకంగా మెలగాలని సందీప్ టీం క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించింది. ఆటల ద్వారా మానసిక మరియు శారీరక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చని, ప్రతి క్రీడాకారుడు క్రీడాస్ఫూర్తిని చాటిచెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమం యువతలో క్రీడాస్ఫూర్తిని పెంచడంతో పాటు, వారి ప్రతిభను వెలికి తీయడానికి ఆహ్వానించాలనే మంచి సందేశాన్ని అందించింది. ఈ సందర్భంగా విన్నర్స్ మరియు రన్నర్స్ టీంలకు అభినందనలు తెలియజేసిన నాయకులు, క్రీడాకారులు స్నేహపూర్వకంగా పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మిచెన్నకేశవ స్వామి జాతర ఉండి లెక్కింపు



జనవరి 19 చెన్నారావుపేట (నీలగిరి ఎక్స్‌ప్రెస్)
చెన్నారావుపేట మండలంలోని లింగగిరి గ్రామంలో శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి జాతర ఉండి లెక్కింపు కార్యక్రమం చేపట్టారు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలోని మూడు రోజులపాటు మహా జాతరగా జనసంద్రంతో సాగింది ప్రతి ఏటా మాదిరిగానే గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు ఆలయ నిర్వహకులు ఉండి లెక్కింపు కార్యక్రమం చేపట్టారు కాగా ఉండిలో ఈసారి భక్తుల కానుకలు 1.22 .483 వచ్చాయని అలాగే దుకాణాల వేలం పాటలకి 83 400 కలిసి మొత్తం రూపాయలు 2.05.883 ఆదాయం లభించిందన్నారు గత ఏడాది కంటే ఆదాయం స్వల్పంగా పెరిగిందని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కాంగ్రెస్ సర్పంచ్ మాదారపు భాస్కర్ మాజీ ఉపసర్పంచ్ మల్లం సాగర్ చిందం కుమార్ చీకటి వెంకన్న చీకటి పెద్దరాజు కుక్కల అశోక్ చీకటి చిన్నరాజు నాంపల్లి శ్రీనివాస్ కాగి తోజు శ్రీనివాస్ మల్లం వేణు అనుముల సాంబయ్య అనుముల అశోక్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# ఆమనగల్లులో నేడు ఉచిత కంటి వైద్య శిబిరం

**ఆమనగల్లు, జనవరి 19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్లు ఆధ్వర్యంలో నేడు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు క్లబ్ అధ్యక్షులు పసుల లక్ష్మారెడ్డి, పి ఆర్ ఓ పాషా ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ శిబిరానికి హాజరయ్యే ప్రజలు తమ ఆధార్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు, రేషన్ కార్డులను తీసుకుని రావాలని పి ఆర్ ఓ పాషా తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రజలను కోరారు.

# శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణానికి విరాళం



**దేవరకొండ, జనవరి19(నీలగిరి ఎక్స్‌ప్రెస్)**
చింతచెట్టు తండా గ్రామం పరిధిలోని జెత్య తండా లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ భక్త ఆంజనేయ స్వామి దేవాలయం నిర్మాణానికి గణనీయమైన విరాళం అందింది. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులూ నేనావత్ కిషన్ నాయక్ గారు ఆలయ నిర్మాణానికి లక్ష పదహారు రూపాయలుఆలయ కమిటీ కి అందజేశారు.
ఈ కార్యక్రమంలో రామావత్ శివ, రాజా, మధు నాయక్, కుమార్ నాయక్, రాజా తదితరులు పాల్గొన్నారు. ఈ విరాళం ఆలయ నిర్మాణానికి కీలకపాత్ర పోషించనుంది మరియు గ్రామ వాసుల ఆధ్యాత్మిక అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుంది. దాతలు చేసిన సహాయం ఆ ప్రాంతం యొక్క భక్తి ప్రబోధానికి మరియు సామూహిక

# తిరుమల శ్రీవారికి రూ.6 కోట్ల విరాళం



**తిరుమల, జనవరి 19(నీలగిరి ఎక్స్ ప్రెస్**
తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామికి చెన్నైకి చెందిన వర్ధమాన్ జైన్ అనే భక్తుడు భారీ విరాళం సమర్పించారు. ఆయన తితిదే ట్రస్టులకు మొత్తం రూ.6 కోట్ల విరాళం అందజేశారు. ఇందులో ఎస్‌వీబీసీ కోసం రూ.5 కోట్లు, గోసంరక్షణ ట్రస్టు కోసం రూ.1 కోటి విలువైన డీడీలను రంగనాయకుల మండపంలో తితిదే అదనపు ఈవో వెంకయ్య చౌదరికి అందజేశారు. వర్ధమాన్ జైన్ గతంలోనూ తితిదేకు చెందిన వివిధ ట్రస్టులకు భారీ విరాళాలు ఇచ్చారు. ఆయన ఉత్సాహం, దాతృత్వం భక్తులకు మరియు దేవాలయానికి ఆదర్శంగా నిలుస్తాయి.

# ఘట్కేసర్ సమీపంలో డీసీఎం బోల్తా పలువురికి గాయాలు

**ఘట్కేసర్,జనవరి 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
ఆదివారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హైవేపై డీసీఎం వాహనం బ్రేకులు ఫెయిల్ అవ్వడంతో పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో పలువురు గాయపడగా, సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని క్షతగాత్రులను ఘట్కేసర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం ఉప్పునుంతల మండలానికి చెందిన 35 మంది యాదగిరి గుట్టకు వెళ్లి తిరిగి వస్తుండగా ఈ ఘటన జరిగింది.



ఘట్కేసర్ లోని గట్టు మైసమ్మ తల్లి జాతరలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నాగరిగారి ప్రీతం.

# ఎస్సీ వర్గీకరణ జాయింట్ కమిటీ జిల్లా చైర్మన్ గా బర్రె రాజ్ కుమార్

**ఇబ్రహీంపట్నం, జనవరి 19 (నీలగిరి ఎక్స్ ప్రెస్ )**
ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చైర్మన్ గా పెద్ద అంబర్పేట్ మున్సిపల్ కుంట్లూర్ గ్రామానికి చెందిన బర్రె రాజ్ కుమార్ ను నియమించారు. ఈ మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా న్యూ వివేరా హోటల్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ లో బర్రె రాజ్ కుమార్ ను ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చైర్మన్ గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అందుకు సంబంధించిన నియామక పత్రాన్ని ఎస్సీ వర్గీకరణ జాతీయ ఉపాధ్యక్షులు పులిగిల్ల బాలయ్య ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా పులిగిల్ల బాలయ్య మాట్లాడుతూ...బీజేపీ ప్రభుత్వం కేంద్రంలో ఎస్సీ వర్గీకరణ చేయాలన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో వర్గీకరణ చేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వంలో



వర్గీకరణ చేయడానికి ఒక కమిటీని వేయాలని ప్రధాని నరేంద్ర మోడీని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేయకుండా ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలన్నారు. ఎస్సీ వర్గీకరణ హక్కుల కోసం సమిష్టిగా కృషి చేయాలన్నారు. సుప్రీంకోర్టు తీర్పును గౌరవించి వర్గీకరణ చేపటాలన్నారు. అనంతరం ఎస్సీ వర్గీకరణ జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా చైర్మన్ బర్రె రాజ్ కుమార్ మాట్లాడుతూ...ఎస్సీ వర్గీకరణ కోసం మాదిగలు కలిసికట్టుగా ఉద్యమించాలన్నారు. వర్గీకరణ అనే అంశం న్యాయమైన డిమాండ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఎస్సీ వర్గీకరణ అమలు చేసి మాదిగలకు న్యాయం చేయాలని కోరారు. ఎస్సీల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ఎస్సీలు ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో ఎదగాలని ఆకాంక్షించారు. తన నియామకానికి సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు వ్యతిరేక కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ పోరాటం

**- దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ, జనవరి 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ఆదివారం దేవరకొండ పట్టణంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గ ముఖ్య నాయకుల సమావేశంలో మాట్లాడుతూ, రుణ మాఫీ, రైతు భరోసా ఎగ్గొట్టిన రైతు వ్యతిరేక కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ పార్టీ పోరాటం చేయడం జరుగుతుందని తెలిపారు. ౦తులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ఎండగట్టేందుకు ఈ నెల 21న నల్గొండలో రైతుల పక్షాన బీఆర్ఎస్ "రైతు మహాధర్నా" నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. "రైతు మహాధర్నా"కు ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారు హాజరుకానున్నారు అని ఆయన తెలిపారు. ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇండ్ల విషయంలో ప్రజలను ఘోరంగా మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం అని ఆయన అన్నారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలను వంద రోజుల్లో పూర్తి చేస్తామని, 400 రోజులు పూర్తి అవుతున్న నెరవేర్చలేదు అని ఆయన అన్నారు. రైతు భరోసా డిసెంబర్ 3 తర్వాత 7500 అని చెప్పి నేటికీ ఇవ్వలేదు అని ఆయన గుర్తు చేశారు. ఎన్నికల ముందే కేసీఆర్ యాసంగి రైతుబంధు ఇద్దామని ప్లాన్ చేస్తే రేవంత్ రెడ్డి అడ్డుకున్నారు అని తెలిపారు. కానీ అవే నిధులను యాసంగిలో 5 వేలే ఇచ్చి చేతులు దులుపుకున్నారు అని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై నిలదీయాలి పార్టీ శ్రేణులను కోరారు. ఆత్మీయ భరోసా పేరు మీద రైతులను ప్రభుత్వం మోసం చేస్తున్నది అని తెలిపారు. ఆత్మీయ భరోసా పథకాన్ని కోతలు విధించకుండా అమలుచేయాలి అని డిమాండ్ చేశారు. రైతు భరోసా 10 వేలను 15 వేలు చేస్తామని ఎన్నికల్లో ప్రగల్బాలు కల్పి కోతలు ఎగవేతలతో 12 వేలు ఇస్తున్నారు. ఒక్కో



రైతుకు ప్రభుత్వం 17,500 బాకీ ఉన్నది అని తెలిపారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయాలని కేసీఆర్ గొప్ప ఆశయంతో రైతుబంధు తీసుకొచ్చారు అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ఎండగట్టాలి అని పిలుపు నిచ్చారు. అన్ని విభాగాల్లో కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అగ్రస్థానంలో నిలిస్తే రేవంత్ రెడ్డి సర్కార్ ఇప్పుడు రాష్ట్రాన్ని అదమస్థానానికి దిగజారుస్తున్నారు. గ్రామ స్థాయి నేతల నుంచి మంత్రుల స్థాయి వరకు దోచుకుతింటున్నారు. ప్రజల్లో వ్యతిరేకతను పక్కదారి పట్టించేందుకు తప్పుడు కేసులు, తిట్ల దండకం చేస్తున్నారు. ఇంకా రుణమాఫీ 70 శాతం మందికి కాలేదు. ఇప్పుడు రైతు భరోసా కూడా 30 శాతం ఇచ్చి... 70 శాతం మందికి ఎగనామం పెట్టాలని చూస్తున్నారు. హామీల అమలులో పూర్తిగా వైఫల్యం అయినది అని తెలిపారు. మహిళలను మోసం చేస్తున్నారు. ఏడాది గడిచినా మహిళలకు 2500 రూపాయలు ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలి అని ఆయన డిమాండ్ చేశారు. వ్యవసాయం చేసుకునే రైతులతో పాటు 22 లక్షల మంది కౌలు రైతులకు భరోసా ఇస్తామన్నారు. వాళ్ళ పరిస్థితి ఏంటో స్పష్టం చేయాలి. వ్యవసాయ కూలీలకూ ఇస్తామన్న డబ్బులు ఎప్పుడు ఇస్తారు అని ఆయన అడిగారు.
ఈ సమావేశంలో పీఏసీఎస్ ఛైర్మెన్లు పల్లా ప్రవీణ్ రెడ్డి, మాధవరం శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు టీఎన్వీ రెడ్డి, వెల్లుగురి వల్లపు రెడ్డి, రాజినేని వేంకటేశ్వర రావు, దొంతం చంద్రశేఖర్ రెడ్డి, జర్పుల లోక్య నాయక్, రెటినేని ముత్యపు రావు, కేసానీ లింగా రెడ్డి, నీల రవికుమార్, ఉజ్జిని సాగర్ రావు, మాధవరం జనార్దన్ రావు, బోయపల్లి శ్రీనివాస్ గౌడ్, ముక్కమల్లా బల్లయ్య, బోడ్డుపల్లి కృష్ణ, కేతవత్ శంకర్ నాయక్, రమావత్ లక్ష్మీపతి, దండెకర్ ప్రసాద్, పల్లా లోహిత్ రెడ్డి, రమావత్ మోహన్ కృష్ణ, రమావత్ తలిసిరం, ఎర్ర యాదగిరి, అరెకంటి రాములు, పల్స వెంకటయ్య, ఇలియస్ పటేల్, కేతావత్ రవీందర్, వంగాల కృష్ణా రెడ్డి, వడ్త్య బాలు, పొట్ట మధు, బొడ్డుపల్లీ మహేందర్, మద సుధాకర్ గౌడ్, నల్లగసు సత్యనారాయణ, రైనబోయిన శ్రీను, ఆఫ్రోజ్, చిత్రం ఏసోబు, సత్యం, రేపాని ఇద్దయ్య, మకాం చంద్రమౌళి, బాబా, దస్రు నాయక్, సతీష్, జనీ, పరమేశ్, కృష్ణ, హరికృష్ణ, నాగరాజు, ప్రవీణ్, కిషన్, వేంకట్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఎండిఏ పరిధి మరింత విస్తరణ..!

**-హెచ్ఎండిఏ పరిధిలోకి నూతనంగా కేశంపేట మండలం..!**
**-మహబూబ్ నగర్ జిల్లా నుండి బాలనగర్ ,రాజాపూర్, నవాబ్ పేట్.!**
**-11 జిల్లాలు 16 మండలాలు 43 అర్బన్ స్థానిక సంస్థలకు చేరిక..!**
**-ప్రతిపాదనలను సిద్ధం చేసిన సర్కార్..!**
**-త్వరలో బోర్డ్ మంత్రివర్గంలో చర్చించి ఆమోదించే అవకాశం.!**
**-పరిధి విస్తరణతో అభివృద్ధికి ఊపు..!**
**-నగర శివారు ప్రాంత భూములకు ఇప్పటికే పెరిగిన డిమాండ్.!"**

**హైదరాబాద్, జనవరి 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
రాష్ట్ర రాజధాని నగరం మరింతగా విస్తరించనుంది త్వరలో నిర్మాణం జరుపుకోను రీజనల్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) కూడా దాటి ముందుకు వెళ్ళనుంది హైదరాబాదు తో పాటు మహానగర అభివృద్ధి సంస్థ హెచ్ఎండిఏ పరిధిలో కేంద్రీకృతమైన అభివృద్ధిని మరిన్ని ప్రాంతాలకు విస్తరించాలనీ రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది ఇందులో భాగంగా హెచ్ఎండిఏ పరిధిని పెంచి మరికొన్ని జిల్లాలను చేర్చాలని కీలక నిర్ణయం తీసుకుంది దీంతో ఓఆర్ఆర్ కు అవతల ఐదు కిలోమీటర్ల వరకు హెచ్ఎండిఏ పరిధి పెరగనుంది..
-హెచ్ఎండిఏ లో కొత్తగా చేరే మండలాలు ఇవే.. రంగారెడ్డి జిల్లాలో ఇప్పటికే 22 మండలాలు హెచ్ఎండిఏ పరిధిలో ఉండగా కొత్తగా మరో ఐదు మండలాలు షాద్ నగర్ పరిధిలోని కేశంపేట్ తలకొండపల్లి అమన్ గల్, మాడుగుల , చేరనున్నాయి దీంతో రంగారెడ్డి జిల్లాలోని మొత్తం 27 మండలాలు హెచ్ఎండిఏ పరిధిలోకి రానున్నాయి... మహబూబ్ నగర్ జిల్లా హెచ్ఎండిఏ పరిధిలోకి కొత్తగా చేరనుండగా ఇందులో కేవలం మూడు మండలాలు బాలనగర్ రాజాపూర్ నవబ్ పేట్ మండలాల్లోని కొన్ని గ్రామాలు మాత్రమే రానున్నాయి..వికారాబాద్ జిల్లా హెచ్ఎండిఏ పరిధిలో కొత్తగా చెరనుండగా ఇందులో ఐదు మండలాలు మాత్రమే రానున్నాయి మోబిన్ పేట నవాబుపేట పరిగి పూడూరు వికారాబాద్ మండలాలు కొత్తగా హెచ్ఎండిఏ పరిధిలోకి రానుండగా అందులోని కొన్ని గ్రామాలే ఉంటాయి..

# ఎల్ఓసి చెక్కు అందజేత...

-ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి
-త్వరలో పేదలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా అందించేందుకు కృషి
-ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**ఇబ్రహీంపట్నం జనవరి 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

ప్రజలకు అత్యవసరమైన విద్యా, వైద్యసేవల్లో రాజకీయాలు చేయమని, అర్హులైన నిరుపేదలందరి ప్రభుత్వం అందించే పథకాలు తప్పనిసరిగా అందచేస్తామని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు. యాచారం మండల పరిధిలోని మేడిపల్లి నక్కర్త గ్రామానికి చెందిన గడ్డం లక్ష్మయ్య తండ్రి లక్ష్మయ్య అనారోగ్య రీత్యా ఆస్పత్రి ఖర్చులకోసం ఎల్ ఓ సి సహాయ నిధి కోసం నక్కర్త మేడిపల్లి మాజీ ఎంపీటీసీ మోటే శ్రీశైలం సంప్రదించగా ఇబ్రహీపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తో తెలుపగా ఎమ్మెల్యే రూ . 2,50,000/- వేల ఎల్ఓసి మంజూరు కావడం తో మంజూరైన చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా చెక్కు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే రంగారెడ్డి కి , మాజీ ఎంపీటీసీ మోటే శ్రీశైలం కు ప్రత్యేక కృత్షతలు తెలిపారు. ఈ సంద్భంగా ఎమ్మెల్యే రంగారెడ్డి మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేదల పక్షపాతిగా పనిచేస్తుంది. త్వరలోనే ప్రతి గ్రామములో ఉన్న పేదలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతులందరికీ రైతు భరోసా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా పనిచేయాల్సిన అవసరం ఉంది. అర్హులైన ప్రతి పేదవాడికి కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందిస్తుంది. సంక్షేమ పథకాలపై గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలి. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు బేత జంగయ్య, మండల్ యువజన కాంగ్రేస్ అధ్యక్షులు పాశం జయప్రకాశ్, మాజీ వార్డు సభ్యులు సంగం మల్లేష్, యూత్ అధ్యక్షులు ముంత గణేష్, కాంగ్రెస్ నాయకులు ఎరుకలి చింటు గౌడ్, బండ రాజు మక్కపల్లి మహేష్, అర్జున్, రాకేష్, కుటుంబ సభ్యులు గడ్డం మహేష్ లు పాల్గొనడం జరిగింది.

# కల్వకుర్తి వడ్డెర సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన వరికుప్పల ఆంజనేయులు



**వెల్దండ, జనవరి 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

వెల్దండ మండల పరిధిలోని పెద్దాపురం గ్రామానికి చెందిన వరికుప్పల ఆంజనేయులు కల్వకుర్తి నియోజకవర్గం నూతన అధ్యక్షునిగా ఎన్నికైన సందర్భంగా తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు దండు గుల మల్లేశ్వరి అధ్యక్షతన ఈరోజు రాష్ట్ర అధ్యక్షుడు శివరాత్రి అయిలమల్లు ని హైదరాబాదులోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా, నాగర్ కర్నూల్ జిల్లాలోని వడ్డెర కులాల స్థితిగతులపై వివరించి, కల్వకుర్తి నియోజకవర్గ వడ్డెర సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన వరికుప్పల ఆంజనేయులకు నియామక పత్రాన్ని అందజేశారు. వరికుప్పల ఆంజనేయులు మాట్లాడుతూ, గత 70 సంవత్సరాలుగా పార్టీలు మారుతున్నాయి, పాలకులు మారుతున్నారు కానీ వడ్డెర జాతుల్లో ఎలాంటి మార్పు రావడం లేదని అన్నారు. కల్వకుర్తి నియోజకవర్గ పరిధిలో సుమారు 20,000 మంది వడ్డెరలను చైతన్యపరిచి, వడ్డెర కులాన్ని ఎస్టీ సాధన ఉద్యమానికి సిద్ధం చేసే విధంగా పనిచేస్తానని తెలిపారు. ఈ మహోన్నతమైన అవకాశం కల్పించిన రాష్ట్ర కమిటీ సభ్యులకు మరియు జిల్లా కమిటీ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎత్తారి గణేష్, జిల్లా ఉపాధ్యక్షులు దేరంగుల శీను, కల్వకుర్తి పట్టణ అధ్యక్షురాలు సంపంగి శారద, కల్వకుర్తి కాంసెన్సీ కార్యదర్శి దేరంగుల వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

# చెట్టు = అమ్మ
# చెత్త = రోగం

చెట్టు మన జీవితానికి అమ్మంత ప్రాముఖ్యమైనది. అది మనకు ప్రాణవాయువును అందిస్తుంది, ప్రకృతిని సంరక్షిస్తుంది, మన శ్రేయస్సుకు తోడ్పడుతుంది. చెట్టు ఉంటే జీవితం ఉందని చెప్పడం అసత్యం కాదు. మరోవైపు, చెత్త అనేది రోగాలకు కారణమవుతుంది. చెత్త ఎక్కడైతే పేరుకుపోతుందో అక్కడ పర్యావరణం కలుషితమవుతుంది, నీరు, గాలి, నేల నాశనం అవుతాయి.

**చెట్టు ఎలా అమ్మలా ఉంటుంది:**
-మనకు ఆక్సిజన్ అందిస్తుంది.
-నీడ, చల్లదనం, ఆహారం, చెక్క, ఔషధాలు అందిస్తుంది.
-ప్రకృతి మనుగడలో కీలక పాత్ర పోషిస్తుంది.

**చెత్త ఎలా రోగంగా మారుతుంది:**
-చెత్త పేరుకుపోతే దోమలు, చీమలు, బ్యాక్టీరియా పుట్టుక.
-కాలుష్యం వల్ల శ్వాసకోశ, నీరు మరియు ఆహారానికి సంబంధించిన రోగాలు.

చెట్టు మన జీవితానికి అమ్మవంటిది. అందుకే మనం చెట్లను నాటాలి, వాటిని కాపాడాలి.
చెత్త మన జీవనానికి రోగం. అందుకే చెత్తను తగ్గించాలి, పునర్వినియోగం చేయాలి, పర్యావరణాన్ని స్వచ్ఛంగా ఉంచాలి.

"ప్రకృతిని ప్రేమిద్దాం, జీవనాన్ని కాపాడుకుందాం!"
మీ నరేష్ దండు సామాజిక కార్యకర్త

## పోచమ్మ దేవాలయాన్ని సందర్శించిన సుంకిరెడ్డి

**కల్వకుర్తి, జనవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ నగర్ లో నిర్మాణంలో ఉన్న శ్రీ పోచమ్మ దేవాలయాన్ని దేవాలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ మరియు టాస్క్- సివోవో సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి సందర్శించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు, మాజీ చైర్మన్ రాయచోటి శ్రీశైలం, మాజీ కౌన్సిలర్ దేవర్ల జగదీష్, శాలివాహన సంఘం అధ్యక్షుడు నరసింహ, రాజశేఖర్, శ్రీనివాసులు, బాల సాయిలు, లక్ష్మయ్య, బాలగౌడ్, హరీష్, మహేష్ కుమార్, సంతోష్, బాలస్వామి, రాములు, శాలివాహన సంఘం సభ్యులు, మహిళలు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బిల్లులు, డి.ఎ.లను వెంటనే విడుదల చేయాలి...




సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర అధ్యక్షులు సి.హెచ్ అనిల్ కుమార్




సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి

-ఉద్యోగ విరమణ వయస్సు పెంచే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలి...
-పిఆర్‌సి నివేదికను బహిరంగపరిచి, అమలు చేయాలి...
-సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి...
-విద్యారంగంలో కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేయాలి - టీపీటీఎఫ్ డిమాండ్

**హైదరాబాద్, జనవరి 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సమావేశం హైదరాబాద్ లోని గన్‌ఫౌండ్రి టిపిటిఎఫ్ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి విద్యారంగ, ఉపాధ్యాయరంగ కార్యక్రమాల నివేదికను ప్రవేశపెట్టినారు. ఈ సందర్భంగా టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగ సమస్యలు పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం మంత్రుల కమిటీని వేసినప్పటికీ సమస్యల పరిష్కారంలో జాప్యం జరుగుతున్నదని, సంఘాలతో కనీసం చర్చించడం లేదని తెలిపారు. ఉపాధ్యాయుల తమ ఆర్థిక అవసరాల కోసం పెట్టుకున్న జిపిఎఫ్ లోన్లు, జిఐఎస్ లోన్లు, సరెండర్ లీవు, సప్లమెంటరీ బిల్లులు సంవత్సరానికి పైగా విడుదల చేయకపోవడంతో ఆందోళనలో ఉన్నారు. ప్రభుత్వం వెంటనే పెండిరగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల వివిధ రకాల బిల్లులను, డి.ఎ.లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా 2వ పిఆర్‌సి కమిటీని నియమించింది. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల పిఆర్‌సి ఫిట్‌మెంట్‌కు సంబంధించి సిఫార్సులను తీసుకున్నప్పటికీ పిఆర్‌సి నివేదికను ఇప్పటి వరకు బహిరంగపర్చలేదని అన్నారు. ప్రభుత్వం పిఆర్‌సి నివేదికను బహిరంగ పరిచి, వెంటనే అమలు చేయాలని కోరారు. టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగుల ఉద్యోగ విరమణ వయస్సును రెండు లేదా మూడు సంవత్సరాలకు పెంచే విధంగా ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు ప్రచారం జరుగుతున్నది. ఇప్పటికే రాష్ట్రంలో నిరుద్యోగ సమస్య దృష్ట్యా ప్రభుత్వం ఉద్యోగ విరమణ వయస్సు పెంచే ఆలోచలను ప్రభుత్వం విరమించుకోవాలని కోరారు. తుక్కుగూడ ప్రధానోపాధ్యాయునిపై జరిగిన దాడిని నిరసిస్తూ సోమవారం జరిగే నల్లబ్యాడ్జీల కార్యక్రమమును విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి ప్రత్యేక ఆహ్వానితులుగా ఉపాధ్యాయ దర్శిని ప్రధాన సంపాదకులు ఎం.ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు పాతూరి మహేందర్ రెడ్డి, పి.నారాయణమ్మ, డి.శ్రీనివాస్, ఎం.లక్ష్మయ్య యాదవ్, బి.రాజు రాష్ట్ర కార్యదర్శులు ఎస్.విజయ్, బోగ రమేష్, దామెర రాజయ్య, సిద్ధోజు కవితలు పాల్గొన్నారు.

# హిమావంత్ కుమార్ స్వదేశీ ఆగమన శుభాకాంక్షలు



**దేవరకొండ, జనవరి 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)**

బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు మరియు మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ కుమారుడు హిమావంత్ కుమార్ అమెరికాలో ఉన్నత విద్యను పూర్తి చేసి ఇండియాకి తిరిగి వచ్చారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని, బీఆర్ఎస్ యువ నాయకులు మాడెం ఈదయ్య యాదవ్ హిమావంత్ కుమార్‌కు స్వదేశీ ఆగమన శుభాకాంక్షలు తెలియజేశారు.

# గట్టు మండల తాసిల్దారు సరిత రాణి సస్పెన్షన్

**జోగులాంబ గద్వాల, జనవరి 19 (నీలగిరి ఎక్స్‌ప్రెస్)**

గట్టు మండల తాసిల్దారు సరిత రాణిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ సంతోష్ ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పలు సంక్షేమ పథకాల్లో నిధుల పట్ల అప్రమత్తంగా లేకపోవడం, విధులు సక్రమంగా నిర్వర్తించకపోవడంతో ఆమెను సస్పెండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ కార్యాలయం నుంచి శనివారం రాత్రి ఉత్తర్వులు వెలువడ్డాయి

# యాకూబ్ అలీ బాబా దర్గాలో ఘనంగా ఉర్సు ఉత్సవాలు...


-పాల్గొన్న జిల్లా అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్, టీపీసీసీ సెక్రెటరీ శంభుల శ్రీకాంత్ గౌడ్ ...





**అంబర్పేట్,జనవరి 19 (నీలగిరి ఎక్స్ప్రెస్)**
బాగ్ అంబర్పేట్ రహత్ నగర్ లోని సయ్యద్ యాకూబ్ అలీ బాబా దర్గాలో ఉర్సు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. షేక్ జమీర్ దర్గా కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు శంభుల ఉషశ్రీ శ్రీకాంత్ గౌడ్, టీపీసీసీ సెక్రెటరీ శంభుల శ్రీకాంత్ గౌడ్ పాల్గొని చాదర్ సమర్పించి ప్రత్యేక ప్రార్థన చేశారు. అనంతరం శంభుల ఉషాశ్రీ శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి పండుగలలో హిందూ ముస్లిం భాయి భాయి అనే ఆనవాయితి నడుస్తుందని

# దోమలపెంటలో చిరుత సంచారం



**నాగర్ కర్నూల్, జనవరి 19 (నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాగర్ కర్నూల్ జిల్లా దోమలపెంట గ్రామంలో ఎస్.ఎల్.బి.సి పనుల దగ్గర శనివారం చిరుత పులి కనపడింది అని కార్మికులు తెలిపారు. సొరంగం పనుల్లో నిమగ్నమైన కార్మికులకు చిరుత పులి కనిపించడంతో వారు భయాందోళనకు గురయ్యారు.

# రేపు ప్రజావాణి రద్దు జిల్లా కలెక్టర్ బాదావత్.సంతోష్



**నాగర్ కర్నూల్ , జనవరి 19( నీలగిరి ఎక్స్ ప్రెస్)**
నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో సోమవారం జరిగే ప్రజావాణి రద్దు చేశారు ఈనెల 26న ప్రారంభించే సంక్షేమ పథకాల ప్రక్రియలు అన్ని శాఖల అధికారులు నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టరేట్ ఆదివారము సాయంత్రం ఒక ప్రకటనలో విడుదల చేశారు జిల్లా ప్రజలు ఈ విషయాన్ని గమనించాలి అని కోరారు.

# నేడు జరిగే ప్రజావాణి కార్యక్రమం రద్దు

వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్. సత్య శారదా

**వరంగల్ ప్రతినిధి ,19 జనవరి,**
జనవరి 20వ తేదీ (సోమవారం)వరంగల్ కలెక్టరేట్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని పరిపాలన పరమైన కారణాల వల్ల రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో రైతు భరోసా, నూతన రేషన్ కార్డులు సర్వే ప్రక్రియలో, ఈ నెల 21వ తేది నుండి జరుగనున్న గ్రామసభలు నిర్వహణ విధులలో జిల్లా,మండల స్థాయి అధికారులు నిమగ్నమై ఉన్నందున తాత్కాలికంగా రద్దు చేసినట్లు,ఇట్టి విషయాన్ని గమనించి జిల్లా నలుమూలల నుండి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని, కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు.

# గంగాపురం,చర్లపల్లి గ్రామానికి బీటీ రోడ్డు నిర్మించాలని గ్రామస్తుల వినతి





**జడ్చర్ల, జనవరి 19(నీలగిరి ఎక్స్ ప్రెస్)**
జడ్చర్ల పట్టణ పరిధిలోని చర్లపల్లి గ్రామంలో అభివృద్ధి లేకపోవడం పట్ల గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి పల్లె అభివృద్ధి బాటలో నడవాలని, ప్రతి పల్లెకు బీటీ రోడ్లు నిర్మించాలని ప్రకటించినప్పటికీ, చర్లపల్లి గ్రామానికి మాత్రం మట్టి రోడ్డు తప్ప 10 సంవత్సరాల బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.చర్లపల్లి గ్రామం జడ్చర్ల పట్టణానికి అతి చేరువలో ఉన్నప్పటికీ, అభివృద్ధి చెందకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. వర్షాకాలంలో మట్టి రోడ్డు వల్ల ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ రోడ్డు మార్పు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వము ప్రజా పాలనలో భాగంగా అభివృద్ధి లక్ష్యంగా ముందుకు దూసుకెళ్తున్న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ప్రతి పల్లెకు మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ, చర్లపల్లి గ్రామం నుండి గంగపురం గ్రామానికి వెళ్లాలంటే వర్షాకాలంలో నరకయాతన తప్పదని గ్రామస్తులు తెలిపారు. చర్లపల్లి గ్రామస్తులు ప్రభుత్వాన్ని ఈ వార్తపై స్పందించి, గంగపురం నుండి చర్లపల్లి కి బీటీ రోడ్డుగా మార్చాలని, తమ ఎన్నో ఏళ్ల కల నెరవేర్చాలని కోరుతున్నారు. పల్లెలు అభివృద్ధి చెందితే పట్టణాలు అభివృద్ధి చెందుతాయని, స్థానిక ఎమ్మెల్యే మరియు అధికారులు ఈ వార్తపై స్పందించి, ఎన్నో సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న చర్లపల్లి గ్రామస్తుల కల నెరవేర్చాలని గ్రామస్తులు ప్రజా ప్రతినిధులకు, అధికారులకు మొరపెట్టుకున్నారు.

# కుప్పగండ్లలో సొంత నిధులతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించిన సుంకిరెడ్డి

**వెల్దండ, జనవరి 19 (నీలగిరి ఎక్స్ప్రెస్)**
వెల్దండ మండల పరిధిలోని కుప్పగండ్ల గ్రామ ప్రజలు గత కొన్ని రోజులుగా తీవ్ర తాగునీటి కొరతతో ఇబ్బంది పడుతున్నారు. ఈ విషయాన్ని తెలుసుకున్న సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి తన సొంత నిధులతో ఐక్యత ఫౌండేషన్ ద్వారా దాదాపు రూ. 3 లక్షల ఖర్చుతో నిర్మించిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఈరోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కుప్పగండ్ల గ్రామస్తులకు ఉచిత తాగునీటి సౌకర్యం కల్పించారు. గ్రామ ప్రజలు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, "తాగునీరు అనేది ప్రజల ఆరోగ్యానికి సంబంధించిన విషయమని, తాగే నీరు సురక్షితంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. నియోజకవర్గం వ్యాప్తంగా పెద్ద ఎత్తున మినరల్ వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి సురక్షిత మంచినీరు అందించే ప్రయత్నం చేస్తున్నాం. భవిష్యత్తులో కూడా ఐక్యత పౌండేషన్ ద్వారా ఇలాంటి సేవలు అందిస్తాం" అని తెలిపారు. గ్రామస్తులు మాట్లాడుతూ, తమ తాగునీటి సమస్యను సుంకిరెడ్డి



రాఘవేందర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే స్పందించి 15 రోజుల్లో వాటర్ ప్లాంట్ నిర్మాణం పూర్తి చేసి తమ సమస్యను తీర్చిన సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డికి ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తలసాని వెంకట్ రెడ్డి, కుప్పగండ్ల యువనాయకులు ముక్తాల రమేష్, దామోదర్ రెడ్డి, చెన్నై గౌడ్, శీను, సాగర్, రమేష్ యాదవ్, కుమ్మరి రమేష్, ప్రభాకర్, సాగర్, శివరాజ్ గౌడ్, రమేష్ గౌడ్, శ్రీధర్ గోరేటి, జంగయ్య, గణేష్, కృష్ణ, బాలరాజు, మురళి యాదవ్, ఫిషరీస్ చైర్మన్ మహేష్ ముదిరాజ్, గ్రామస్తులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈటల రాజేందర్ ప్రజలకు ప్రేరణ కలిగించే గొప్ప నాయకుడు

– డా.ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్...

**మేడ్చల్ – మల్కాజిగిరి, జనవరి 19(నీలగిరి ఎక్స్ ప్రెస్):**
మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, ప్రజల కష్టాలను అర్థం చేసుకొని, బాధ్యతగా స్పందించే నాయకుడని, ఆయన ప్రజల సమస్యలను వెంటనే గుర్తించి, వేగంగా పరిష్కారం చేయడానికి కృషి చేస్తారని డా. ఓరుగంటి వెంకటేశ్వర్లు యాదవ్ అన్నారు. ఈటల రాజేందర్ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించి, ఆర్థిక శాఖ మరియు ఆరోగ్యశాఖ మంత్రిగా ప్రజల మన్ననలు పొందారన్నారు. నిరంతరం ప్రజల సంక్షేమం కోసం 24/7 పని చేస్తున్న ఆయన, ప్రతి ఒక్కరిని సమానంగా పరిగణిస్తూ, సహనం మరియు సమ న్యాయంతో నిర్ణయాలు తీసుకుంటారన్నారు.
అతను వ్యక్తిగత ప్రయోజనాలను పక్కన పెట్టి,





ప్రజల కోసం కష్టపడి పనిచేస్తుంటారని, ఈటల రాజేందర్ నాయకత్వం తాత్కాలిక పరిష్కారాలకు కాకుండా, దీర్ఘకాలిక అభివృద్ధికి దోహదం చేస్తుందని. ఆయన పట్ల ప్రజలందరికీ నమ్మకం మరియు విశ్వాసం ఉందని అన్నారు. ఈటల రాజేందర్ చర్యలు ప్రతిభావంతంగా ప్రజలను ప్రేరణ కలిగిస్తూనే ఉంటాయని డా.ఓరుగంటి అన్నారు.